3 లో..



ఆరోగ్యం ఎలా ఉందమ్మా.. అన్నం బాగుందా..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 04 జనవరి 2026 పేజీలు : 14




## క్రీడాకారులకు జెర్సీలు అందజేత

**చిట్యాల జనవరి 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యం శనివారం జెర్సీలను అందజేసింది. పట్టణంలో జరుగుతున్న చిట్యాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్ జెర్సీలను అందజేసిన అనంతరం మాట్లాడుతూ పట్టణ యువత చెడు దారులు పట్టకుండా తమ వ్యక్తిగత జీవితాలను స్థిర పరుచుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఉద్యోగ, విద్యా విషయాల పట్ల అంకితభావంతో పని చేస్తే జీవితంలో విజయాలు సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారు లు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ఖలీల్, సుజన్, మహేష్, విజయభాస్కర్, సురేష్, నవీన్, అభిషేక్, గోపి, వెంకటేష్, చింటూ, మహేష్, మహి, ప్రదీప్ రవి, నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.




## మున్సిపల్ అధికారులు పారిశుధ్య
# నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్గొండ జనవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఉదయమే అయన నల్గొండ మున్సిపాలిటీలో పర్యటించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. వార్డ్ నెంబర్ 28 (శ్రీ కృష్ణ నగర్) లో శానిటేషన్ సిబ్బంది చేస్తున్న మురికి కాలువల శుభ్రం, పారిశుధ్య పనులను పరిశీలించారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వీధులలో, రోడ్లపై ఎవరు చెత్త వేయకుండా చూడాలని,...మిగతా 2లో

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో
# మహిళా విద్యకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



2

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నల్గొండ జిల్లా యూత్ అధ్యక్షునిగా రామావత్ నంద కిషోర్



2

## సావిత్రిబాయి పూలే చేసిన
# సేవలు మరువలేనివి

**విద్యార్థులు సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని మునుముందు అన్ని రంగాల్లో రాణించాలి చిన్న కాపర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ సుందర్ యాదవ్**

2 లో..



# మున్సిపల్ అధికారులు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)





ఎవరైనా చెత్త వేస్తే జరిమానా విధిస్తామని చెప్పాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. వార్డు ప్రజలతో ఆయన ముఖాముఖి మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ ఎలా ఉందని.....? మిషన్ భగీరథ తాగునీరు సక్రమంగా వస్తున్నాయా లేదా ?అని వాకబు చేశారు. అనంతరం కమిషనర్ తో మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అలాగే మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ యాదవ సంఘం భవనం వెనుక ఉన్న మోతికుంట బండ్ పునరుద్ధరణ కు అమృత్-2 పథకం కింద నిధులు మంజూరు కాగా బండ్ ను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఉన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నల్గొండ జిల్లా యూత్ అధ్యక్షునిగా రామావత్ నంద కిషోర్

నల్గొండ జనవరి 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఏఐబిఎస్ఎస్ తెలంగాణలో జిల్లా స్థాయి యూత్ అధ్యక్షుల నియామక ప్రక్రియ జరుగుతోంది, ఇందులో భాగంగా ఇటీవలి కాలంలో వివిధ జిల్లాల్లో కొత్త కమిటీలు ఏర్పడుతున్నాయి, యువతను సంఘటితం చేయడం, వారి సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించారు. రాష్ట్ర అధ్యక్షుడు సభవత్ రాములు నాయక్ సహకారంతో జిల్లాల్లో కమిటీల ఏర్పాటు, యువజన భాగస్వామ్యంతో సంక్షేమ కార్యక్రమాల అమలు జరిగింది. నల్గొండ జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన యూత్ అధ్యక్షునిగా రామావత్ నంద కిషోర్ నీ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీని రంగారెడ్డి జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన రామావత్ నంద కిషోర్ రాథోడ్ మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో లంబాడ జాతుల హక్కుల పోరాటానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. యూత్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా విద్యకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ జనవరి 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి): సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా విద్యకు కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సావిత్రిబాయి పూలే 159 వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో



ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితోనే భారత రాజ్యాంగంలో విద్యా హక్కు చట్టం, సమానత్వ చట్టాలు పొందుపరచడం జరిగిందని అన్నారు. ప్రత్యేకించి మహిళా విద్య కోసం ఆమె చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు మహిళ విద్యకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం బాలిక విద్యకు ప్రత్యేక పాఠశాలలను నెలకొల్పిందని, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా బాలికలు మహిళల అభ్యున్నతికి కార్యక్రమాల నిర్వహణతో పాటు, బాలికలు మధ్యలోనే బడిమాని వేయకుండా చూడటం, మహిళా అక్షరాస్య పెంపు కై ఉల్లాస్ వంటి పథకాలను అమలు చేయడం జరుగుతున్నదన్నారు. 18 సంవత్సరాలు పైబడిన మహిళలు చదువు నేర్చుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతున్నదని, స్వయం సహాయక మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేసల్యాడం జరుగుతున్నదని,, మహిళలని చైతన్యం చేయాలన్న ఉద్దేశంతో సావిత్రి బాయి పూలే ను స్ఫూర్తిగా తీసుకొని వీటన్నిటిని అమలు చేస్తున్నారని, అందువల్ల సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలిపారు. బ్రిటిష్ పరిపాలన కాలంలో అనేక రకాల సామాజిక రుగ్మతలు సమాజంలో ఉండేవని, సతీ సహగమనం, బాల్య వివాహల వంటి వాటిని వ్యతిరేకిస్తూ జ్యోతిబా పూలే



చేపట్టిన సామాజిక ఉద్యమంలో సావిత్రిబాయి పూలే భాగస్వామి అయి సామాజిక కార్యకర్తగా పని చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యకు ప్రధాన్యత ఇచ్చారని తెలిపారు. జ్యోతిబాపూలే స్థాపించిన "సత్యశోధన" ద్వారా దేశవ్యాప్తంగా మహిళా విద్య, సంఘసంస్కరణల పై అవగాహన కల్పించారని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం చేసిన కృషిని కొనియాడారు. మహిళకు విద్య ఉన్నప్పుడే సామాజిక సమస్యలు తొలగిపోతాయని, సమాజాన్ని ఎదిరించి మహిళలను చదివించి విద్యాలయాలు ఏర్పాటు చేసి మహిళా అభ్యున్నతికి ఆమె పాటుపడ్డారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వం బాలికలకు ప్రత్యేక పాఠశాలలు, ఆత్మ రక్షణ కార్యక్రమాలను నిర్వహించారన్నారు. విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ, మిర్యాల యాదగిరి, వెంకటేశ్వర్లు, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పరమేష్, పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

# సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివి

## విద్యార్థులు సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని మునుమందు అన్ని రంగాల్లో రాణించాలి చిన్న కాపర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ సుందర్ యాదవ్

చిట్యాల జనవరి 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ సుందర్ యాదవ్ భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పులమాలవేసి అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేని అని విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకొని మునుమందు అన్ని రంగాల్లో దూసుకెళ్లాలని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవార్డు గ్రహీత పొలిమేర దశరథ నూతన పాలకవర్గ సర్పంచ్ వార్డు మెంబర్లని సన్మానించి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ కి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిభను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, రుద్రారపు లక్ష్మణ్, పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, ఈరమళ్ళ దయాకర్, వలిగొండ కవితా సత్యనారాయణ, రొండి నర్సింహ్మా, దేశపాక మధు, పెరిక రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆవుల మాధవి, పొలిమేర దశరథ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన




**కోదాడ టౌన్, జనవరి 3 ( ప్రజా జ్యోతి):**

రోడ్డు భద్రతే సమాజ భవిష్యత్. అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ .జిలాని అన్నారు. శనివారంజాతీయ రోడ్డు మాసోత్సవాల సందర్భంగా కోదాడ పట్టణంలోని సిటీ సెంట్రల్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలైన నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, అధిక వేగం, రవాణా నియమాలను అతిక్రమించడం వంటి అంశాలపై వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా తలరక్షణ కవచం ధరించాలని, నాలుగు చక్రాలవాహనాల్లోప్రయాణించేవారు భద్రతా బెల్టు వినియోగించాలని సూచించారు.రవాణా సంకేతాలు, రహదారి సూచికలు, పాదచారి మార్గం ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.కార్యక్రమం చివర్లో విద్యార్థులు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేసి, రవాణా నియమాలను తప్పనిసరిగా పాటిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సహాయ మోటారు వాహనాల తనిఖీ అధికారి జి.ఆర్. చరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రిబాయి చూపిన దారిలో మహిళా విద్యా ప్రగతి

**కోదాడ టౌన్, జనవరి 3 ( ప్రజా జ్యోతి):**

మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు సమాజ కట్టుబాట్లను సవాల్ చేస్తూ దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచిన సావిత్రిబాయి పూలే జయంతిని కోదాడలో ఘనంగా నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కోదాడ కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆనాడు సావిత్రిబాయి పూలే చేసిన సాహసం ఈనాడు మహిళలు విద్యారంగంలో ముందడుగు వేయడమే కాకుండా, పురుషులకన్నా మిన్నగా అవకాశాలను సద్వినియోగం చేసుకునే స్థాయికి తీసుకొచ్చిందన్నారు. మహిళా విద్యకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, ఎర్నేని వెంకటరత్నం బాబు, కందుల కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, పాలూరి సత్యనారాయణ, లిక్కి మోహన్‌రావు, మాలోతు సైదా



నాయక్, రావెళ్ల కృష్ణారావు, గుండెల సూర్యనారాయణ, గంధం యాదగిరి, బహుజన్, బాగ్దాద్, బాబా, అలీ, మెండం సైదిబాబు, ఎస్ దాని, డేగ శ్రీధర్, గంధం పాండు, గుండంపంగు రమేష్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం ఎలా ఉందమ్మా.. అన్నం బాగుందా..

### ”ఆస్పత్రిలో రోగులతో కల్వకుంట్ల కవిత ఆత్మీయ సంభాషణ

### నువ్వు.. కేసీఆర్ బిడ్డవా అమ్మా..

### కవిత ను ఆప్యాయత గా పలకరించిన తాత

**తుంగతుర్తి, జనవరి 3, (ప్రజా జ్యోతి):**



తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



శనివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిని సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరించారు.ఆరోగ్యం ఎలా ఉందమ్మా..? ఆస్పత్రిలో అన్నం మంచిగా ఉందా..? వైద్యం సక్రమంగా అందుతుందా..?" అంటూ ప్రతి రోగితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రోగుల సమస్యలను తెలుసుకున్న కవిత, వైద్యులు మరియు సిబ్బందికి తగిన సూచనలు చేస్తూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో కవితను చూసిన ఓ వృద్ధుడు, "నువ్వు కేసీఆర్ బిడ్డవా అమ్మ..?" అంటూ ప్రేమగా అడగడం అక్కడి వారందరినీ భావోద్వేగానికి గురిచేసింది. తాత మాటల్లో కనిపించిన ఆప్యాయతకు కవిత చిరునవ్వుతో స్పందించి అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆమె పరామర్శతో రోగుల ముఖాల్లో చిరునవ్వు కనిపించగా, ప్రజాప్రతినిధి అంటే ఇలా ఉండాలంటూ రోగులు అభినందనలు తెలిపారు.

## పైళ్ళ వినయ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదానం

నార్కట్ పల్లి, జనవరి 3 ( ప్రజా జ్యోతి): మనం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజు ఆధ్వర్యంలో ప్రతిరోజు నిరుపేదలకు మరియు నిస్సహాయులకు వంద మందికి అభాగ్యులకు సేవలందిస్తున్న మనం " లో నైబాయి గ్రామానికి చెందిన పైళ్ళ సుజాత కుమారుడు వినయ్ కుమార్ జన్మదిన సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నా జన్మదిన కార్యక్రమం మన స్వచ్ఛంద



సేవ సంస్థ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్న దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజేందర్ రెడ్డి, సునీల్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నార్కట్ పల్లి, జనవరి 3 ( ప్రజా జ్యోతి ):

సంఘసంస్కర్త.. త్యాగ మయి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శ మనీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్, ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని నార్కట్పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాన్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, యానాల రాంరెడ్డి, మంద గిరి ప్రసాద్, సత్తిరెడ్డి, పుల్లెంల అచ్చాలు గౌడ్, సమద్, వేముల నరసింహ పాల్గొన్నారు.




### సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

హాలియా,జనవరి3(ప్రజా జ్యోతి)సంఘసంస్కర్త.. త్యాగమయి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శమని సర్పంచ్ కందుల మదన్మోహన్ రెడ్డి అన్నారు.శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి ని పురస్కరించుకొని నాయుడుపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయురాలు సౌజన్య అంగన్వాడి టీచర్ మల్లిక లను సర్పంచ్ గ్రామ పెద్దలు పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీల విద్యార్థికి కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణీ అని కొనియాడారు.స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి గొప్ప రచయిత్రి అని తెలిపారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కెతావత్ కిరణ్ నాయక్, మెగావత్ మంగ్య,జాతీయ కబడ్డీ క్రీడాకారుడు ఎడవల్లి రాంబాబు, సునీత,ఓగిరాల శ్రీధర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణదారుల్లో గుబులు?

## కోర్టు కొరడాపెద్ద చెరువుపై ఉక్కుపాదం?

## నోటీసులతో వణుకుఇక తప్పదు?

## చెరువు ఖాళీ చేసే రోజు దగ్గర 372 మందిపై నోటీసు లు కూల్చివేతలు ఖాయం

**కోదాడ టౌన్ ,జనవరి 3 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణానికి ప్రాణాధారంగా ఉన్న పెద్ద చెరువు ఆక్రమణల కబంధహస్తాల్లో.చిక్కుకుపోయిందన్న వాస్తవం ఎట్టకేలకు న్యాయస్థానం దాకా చేరింది. ఏళ్ల తరబడి అక్రమ నిర్మాణాలతో చెరువును చెరబట్టిన ఆక్రమణదారులపై ఇప్పుడు కోర్టు కొరడా పడింది. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) కీలక ఆదేశాలతో కోదాడలో రాజకీయంగా, సామాజికంగా పెను కుదుపు నెలకొంది.చెరువును ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారన్న ఫిర్యాదులపై విచారణ జరిపిన ఎన్జీటీ, అధికారుల సర్వే నివేదిక ఆధారంగా ఏకంగా 372 మంది ఆక్రమణదారులుగా తేల్చి వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. దీంతో ఇన్నాళ్లూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆక్రమణదారుల్లో ఒక్కసారిగా వణుకు మొదలైంది.ఏడాది క్రితం మొదలైన పోరాటంకోదాడకు చెందిన కొందరు పర్యావరణ ప్రేమికులు, స్థానికులు ఏడాది క్రితం



చెన్నైలోని ఎన్జీటీని ఆశ్రయించారు. పెద్ద చెరువు పరిధిలో అక్రమ నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోయాయని, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను కూడా వదలకుండా ఇళ్లు నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎన్జీటీ, నిజానిజాలు తేల్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. సంయుక్త సర్వే? పది రోజుల పరిశీలన ఎన్జీటీ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ, జలవనరుల శాఖ, పురపాలక శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేపట్టారు. పది రోజుల పాటు చెరువు మొత్తం విస్తీర్ణాన్ని చుట్టూ తిరుగుతూ హద్దు రాళ్లను గుర్తించారు. చెరువు పరిధిలోని ఇళ్ల మధ్యగా అధికారులు సర్వే చేయడంతో అప్పట్లో స్థానికంగా తీవ్ర ఆందోళన నెలకొంది. కొన్నిచోట్ల వాగ్వాదాలు కూడా చోటుచేసుకున్నాయి.అయితే ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా అధికారులు సర్వేను పూర్తి చేశారు. ఎఫ్టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్), బఫర్ జోన్లలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరిగినట్లు స్పష్టంగా గుర్తించారు.షాకింగ్ నిజాలు బయటకుసర్వేలో వెలుగుచూసిన అంశాలు అధికారులకే షాక్ ఇచ్చాయి. చెరువు మొత్తం విస్తీర్ణం 720 ఎకరాలకు పైగా ఉండగా, అందులో 200 ఎకరాలకు మించి ఆక్రమణకు గురైనట్లు తేలింది. చెరువు నడిబొడ్డులోనే ఇళ్లు, ప్రహరీలు, రహదారులు నిర్మించారని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికను ఎన్జీటీకి సమర్పించారు.ఏడాది తర్వాత నోటీసులుసర్వే పూర్తయినప్పటి



నుంచి ఏడాది పాటు నిశ్శబ్దం కొనసాగినా, తాజాగా ఎన్జీటీ నుంచి నోటీసులు జారీ కావడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఆక్రమణదారులుగా గుర్తించిన 372 మందికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించడంతో ఇక తప్పించుకునే మార్గం లేదన్న భావన వ్యక్తమవుతోంది. కూల్చివేతలు ఖాయమా? కోర్టు ఆదేశాల నేపథ్యంలో చెరువు ఆక్రమణలపై కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేస్తున్నారు. నోటీసులకు ఇచ్చే వివరణలను పరిశీలించిన అనంతరం కూల్చివేతల దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది.చెరువు కాపాడితే భవిష్యత్తు కాపాడినట్టేపెద్ద చెరువు కోదాడ పట్టణానికి తాగునీటి అవసరాలతో పాటు భూగర్భ జలాల పెరుగుదల, వరద నియంత్రణకు కీలకమని నిపుణులు చెబుతున్నారు. చెరువు ఆక్రమణలు కొనసాగితే భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తీవ్రరూపం దాల్చుతాయని హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాలు కచ్చితంగా అమలవుతాయా?ఆక్రమణలకు నిజంగానే బ్రేక్ పడుతుందా?లేదా రాజకీయ ఒత్తిళ్లతో వ్యవహారం నీరుగారుతుందా?అన్న ప్రశ్నలు ఇప్పుడు కోదాడలో హాట్ టాపిక్‌గా మారాయి. కూల్చివేతల వేళ రాజకీయ పరీక్ష ఇక నోటీసుల అనంతరం కూల్చివేతల దశకు వెళ్తే రాజకీయ నేతల అసలు వైఖరి బయటపడనుంది. కోర్టు ఆదేశాల అమలుకు అండగా నిలుస్తారా? లేక వెనుకదారి రాజకీయాలతో వ్యవహారాన్ని నీరుగారుస్తారా? అన్నదే కీలకం.కోదాడ రాజకీయాల్లో కీలక మలుపుపెద్ద చెరువు వ్యవహారం కోదాడ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని విశ్లేషకులు చెబుతున్నారు. చెరువు కాపాడితే ప్రజల మద్దతు దక్కుతుందా? లేక ఆక్రమణదారుల వైపు నిలిస్తే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమా? అన్నది త్వరలో తేలనుంది.కోర్టు ఆదేశాల అమలు విషయంలో పాలకుల చిత్తశుద్ధే అసలు పరీక్షగా మారింది.

**వారం రోజుల్లో వివరణ ఇవ్వాలి: సూర్యనారాయణ, ఆర్డీవో,**

కోదాడ చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ కోర్టు ఆదేశాల ప్రకారం పెద్ద చెరు వులో ఇళ్లు నిర్మించిన 372 మందికి నోటీసులు పంపిణీ చేస్తున్నాం. నోటీ సులు అందుకున్న ఇంటి యజమానులు వారం రోజుల్లో వివరణ ఇవ్వాల్సి ఉంది. తర్వాత కోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.



# అభివృద్ధికి సహకరించాలని వినతి



నార్కట్ పల్లి, జనవరి 3 ( ప్రజా జ్యోతి ): నెమ్మని గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండల పరిధిలోని నెమ్మాని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న గౌడ్ కోరారు. హైదరాబాదులోని ఎంపీ. నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామాభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తామని, పార్లమెంట్ నియోజకవర్గ కోటా నుంచి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి, పున్న వెంకటేశం, బుర్రి మల్లేశం, కర్నాటి భాను గౌడ్ పాల్గొన్నారు.

# అక్షరాన్ని ఆయుధంగా మలిచిన ధీశాలి సావిత్రిబాయి పూలే

**భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కరిణి సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో మహిళా హక్కులకై పోరాడుదాం...**

**ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపు**

భువనగిరి,రూరల్ జనవరి 3(ప్రజాజ్యోతి)
అమ్మ నాన్న జన్మనిస్తే ఈ దేశంలో ఉండే ప్రతి ఆడపిల్ల జీవితాన్ని విద్యతో,వెలిగించింది సావిత్రిబాయి పూలేనని, అణగారిన వర్గాల జీవితాల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించి ఈ దేశ అభ్యున్నతి కోసం తన జీవితాన్ని,ధార పోసిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలపై జరుతున్న,దాడులకు హత్యలకు,అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళల హక్కులకై ఐక్యంగా పోరాడు దామని,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చినారు. శనివారం ఐద్వా భువనగిరి మండల,కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా మండలంలోని చీమల కొండూరు గ్రామంలో సావిత్రి బాయి పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన అనంతరం నాగమణి మాట్లాడుతు,పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిబాయి కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసునని ఆవేదన వెలిబుచ్చారు.కానీ సావిత్రి బాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల,విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి,స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు సావిత్రిబాయి పూలేనని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మంగ శ్రీవాణి ఐద్వా మండల,కమిటీ సభ్యురాలు పల్లెర్ల పద్మ,గ్రామ నాయకు రాలు,రాగుల ఎల్లమ్మ, గౌరమ్మ,లక్ష్మి జిలకపల్లి సత్తమ్మ,అంగడి పోచమ్మ, బుగ్గ,మమత,నారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## దిశా నిర్దేశకులు మహిళా ఉపాధ్యాయులు



**చిట్యాల జనవరి 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

విద్యార్థులకు చక్కటి దిశా నిర్దేశం చేయడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర కొనియాడ దగినదని ఆక్స్ఫర్డ్ పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని పాఠశాలలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయుల ఎక్కువగా పని చేయుచున్నారని, వారి బోధనలో విద్యార్థి లోకం ఉన్నతంగా తయారవుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఆయన శాలువాతో సన్మానించారు. వారికి పాఠశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, నమ్ముల ఆనందకుమార్, షమీం, ఎన్ లింగస్వామి, ఎస్ జ్యోతి, రమాదేవి, ఎన్ మాధవి, కే మౌనిక, ఆసియా, సంపూర్ణ, స్వప్న, స్వాతి, ఎన్ కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పారిశుద్ధ్య వారోత్సవాలుమాసాన్‌పల్లిలో శ్రమదానం

**గుండాల, జనవరి 03 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాల పరిసరాలు, అలాగే మురికి




పేరుకుపోయిన పడావుపడ్డ పాత బావి వద్ద శ్రమదానం చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ పంగ జయసుధ సతీష్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. పారిశుద్ధ్యంపై గ్రామస్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని శుభ్రత పనులను నిర్వహించారు.

### బ్రాహ్మణపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గుండాల, జనవరి 03 (ప్రజా జ్యోతి):గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గత కొన్ని నెలలుగా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ఎన్నికల



సమయంలో ఇచ్చిన హామీ మేరకు నూతన మోటార్‌ను కొనుగోలు చేసి దుర్గమ్మ గుడి వద్ద నుండి నీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామస్తులతో కలిసి శ్రమదానం నిర్వహించారు. అలాగే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చీరలు అందజేశారు. గ్రామంలో ఉన్న ఇతర సమస్యలను కూడా త్వరలో పరిష్కరిస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోఫియా రంజిత్ కుమార్, ఉపసర్పంచ్ పూల పెద్దిరాజు, వార్డ్ బాలరాజు, యాకమ్మ, శ్రావణి, రంజిత్, అంజమ్మ పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యలపై పనిచేసే మందడం శ్రీనివాసరావును బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపించాలి పార్థసారథి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

భువనగిరి,జనవరి 3(ప్రజాజ్యోతి) న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పనిచేసే మందడపు శ్రీనివాసరావును బార్ కౌన్సిల్ కి ఎన్నుకోవాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి పిలుపునిచ్చారు. శనివారం భువనగిరిలో జిల్లా కమిటీ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు 10,000 ఉపకార వేతనం ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లాలోని కోర్టులలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి, అన్ని కోర్టుల కు నూతన భవనాలను వెంటనే నిర్మించాలని ఆయన కోరారు. అలాగే 36 సంవత్సరాలు దాటిన న్యాయవాదులకు ఏలాంటి షరతులు లేకుండా డబ్బులు లేకుండా వెల్ఫేర్ ఫండ్ లో సభ్యత్వం కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఐ.లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి,




జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి కుమార్,పాల్వంచ జగతయ్య,బొడ్డు కిషన్, యాదాసు యాదయ్య, భాస్కర్ రెడ్డి,శేక్.హమీద్ పాశ,పిడుగు ఐలయ్య చింతల రాజు తదితరులు పాల్గొన్నారు

# గుండాల ప్రభుత్వ ఆసుపత్రిని 24 గంటలు సేవల్లో ఉంచాలని బీజేపీ డిమాండ్

**గుండాల, జనవరి 03 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బీజేపీ మండల శాఖ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆసుపత్రి ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకే పనిచేస్తుండటంతో, ఆ తర్వాత అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు భువనగిరి లేదా జనగాం వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంగా ఉన్న గుండాలలో ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలూ సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకు ప్రజలంతా కోరుకుంటున్నారని బీజేపీ నాయకులు తెలిపారు. గతంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుండాల ఆసుపత్రిని 24 గంటలు సేవల్లో ఉంచుతామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటికీ ఆ హామీ నెరవేరలేదని పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఆసుపత్రిని 24/7 సేవల్లోకి తీసుకురావాలని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. అనంతరం ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆశ వర్కర్లతో చర్చించారు. కొన్ని సబ్ సెంటర్లలో ఏఎన్ఎంలు లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల టీకాల






విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆశ వర్కర్లు వివరించారు. వెంటనే ఖాళీలను భర్తీ చేసి, ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి, మండల కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి, మండల జనరల్ సెక్రటరీ వెంపటి సురేష్, మండల ట్రెజరర్ నర్సింగోజు పరమేశ్వరి, బీజేవైఎం నాయకులు మచ్చ వివాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు గొల్లపల్లి స్వామి, ఆవుల సాయి తేజ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు వాటర్ బాటిల్స్ పంపిణీ సావిత్రిబాయి పూలే 195 వ జయంతి

గుండాల, జనవరి 03 (ప్రజా జ్యోతి):గుండాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీమతి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులు, వాటర్ బాటిళ్లను ప్రముఖ న్యాయవాది ఎం.ఏ.రహీం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా,స్త్రీల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని పేర్కొన్నారు. స్త్రీ?పురుషులు,కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ విద్య హక్కు ఉందని నమ్మి,స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. నాటి,నేటి సమాజంలో సావిత్రిబాయి ఆశయాల ప్రాముఖ్యత ఎంతో గొప్పదని,ప్రతి ఒక్కరూ ఆమె ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ఇక్కడ చదువుకున్న అనేక మంది విద్యార్థులు నేడు పోలీసు,న్యాయవాది, డాక్టర్,ఉపాధ్యాయులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందిస్తామని, రానున్న రోజుల్లో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేస్తామని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ దాసరి జగదీశ్వర్, రోటరీ క్లబ్ అధ్యక్షులు పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి, కార్యదర్శి చిధరకంటి సిద్ధిరాములు, బల్సుగురి యాదగిరి, ఎంపల్లి బుచ్చిరెడ్డి, గడ్డం జ్ఞానప్రకాష్ రెడ్డి, సద్ది వెంకటరెడ్డి, పక్కీరు కొండల్ రెడ్డి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ కి ఘన సన్మానం

**పెన్ పహాడ్, జనవరి 3 (ప్రజా జ్యోతి):**
మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర సందర్భంగా నూతన దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ గా కీర్తి యలమంచయ్య గౌడ్ ను ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల విలేకరులు శనివారం వైస్ చైర్మన్ కీర్తి యలమంచయ్య గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శి షేక్ సయ్యద్ మాట్లాడుతూ మా తోటి విలేఖరి దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికవ్వడం సంతోషకరమని ఆయన అన్నారు. ఇదేవిధంగా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పత్రిక విలేకరులు కట్టెల విజయ్ కుమార్,పేర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



గుండాల,జనవరి 03 (ప్రజా జ్యోతి):తొలి మహిళా ఉపాధ్యాయిని, సామాజిక సంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని అనంతారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళా విద్య ప్రోత్సాహానికి ప్రతీకలుగా నిలిచిన పాఠశాల మహిళా ఉపాధ్యాయినులు రజనీ కుమారి, అంగన్వాడీ టీచర్ రేణుక శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. రజనీ కుమారి, ఉపాధ్యాయులు ఎ. వేణు, ఎం. సుధాకర్, రేణుక, రమేశ్, నాంచారమ్మ, ప్రమీలతో పాటు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నడిగూడెంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.

## స్త్రీల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే : సర్పంచ్ దున్న శ్రీనివాస్.

నడిగూడెం, జనవరి 3, ప్రజా జ్యోతి ప్రత్యేక పాఠశాలలు స్థాపించి బాలికల విద్య బాలికల సాధికారత కోసం పనిచేసిన మహా గొప్ప మహిళా నేత సావిత్రిబాయి పూలే అని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పూణేలో 1848 లోనే బాలికల విద్య కొరకు పాఠశాల స్థాపించి, అనతి కాలంలోనే 50 పాఠశాలలను విస్తరింప చేసి బాలికలకు విద్యను అందించి,వారిని ప్రోత్సహించారని తెలిపారు. కులమత



భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీల అభివృద్ధి జరుగుతుందని స్త్రీల అభ్యున్నతి కోసం పోరాడిన తొలి తరం మహిళా నాయకురాలని ఆమె చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనిషా, నాగవరపు సరస్వతి రాము, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని గోపినాథ్,షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,వేపూరి సుధీర్,బాణాల కవిత నాగరాజ్,చిల్లంచర్ల సత్యనారాయణ,గుండు చిన్న శ్రీను,గుండు విజయరామారావు,కత్తి విజయ్,కాసాని శివ కృష్ణ, దున్నా రాజు,పాతకోట్ల రాము,మౌలాన,బీరవల్లి తరుణ్ రెడ్డి,మామిడి రామ కృష్ణ,బెల్లంకొండ సాయి, నారాయణరెడ్డి,టీడీపీ నాయకులు పల్లపు నాగేశ్వరరావు,దేవరంగుల వీరన్న వివిధ పార్టీల పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్ర అమూల్యం

## పాఠశాల ప్రిన్సిపాల్ కె. రాజశేఖర్-ఘనంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు

నిడమానూరు,జనవరి 03(ప్రజాజ్యోతి): నిడమానూరు మండలంలోని వేంపాడు గ్రామ శివారులోని తిరుమలగిరి (సాగర్) మండలం ఎం జె పి టి బి సి డబ్ల్యూ ఆర్ పాఠశాల లలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. రాజశేఖర్ అధ్యక్షతన మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కె. రాజశేఖర్ మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, విద్యార్థుల



భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు.అదేవిధంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కే. మౌలానా ,నర్ల రామదాసు,నల్గొండ ఆర్సీఓ స్వప్న,ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా తగినంత సరఫరా చేయాలి. సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

నడిగూడెం, జనవరి 3 ,ప్రజా జ్యోతిరైతులు ఇబ్బందులు పడకుండా తగినంత యూరియాను సరఫరా చేయాలని నడిగూడెం గ్రామ సర్పంచి దున్న శ్రీనివాస్ అధికారులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం నందు యూరియా పంపిణీ పట్ల రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యూరియా కొరకు వచ్చే రైతులకు నీడ కొరకు టెంట్,మంచినీటి సౌకర్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు.యూరియా కొరకు రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.మండల వ్యవసాయ అధికారి మల్సూర్ మాట్లాడుతూ నడిగూడెం,వల్లాపురం,కాగిత రామచంద్రపురం,తెల్లబల్లి పిఏసిఎస్ కార్యాలయాల్లో 95 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి,ఏఈఓ పిచ్చయ్య,వార్డు నాయకులు రాము,రియాజ్ గోపినాథ్,విజయరామారావు, నాగేశ్వరరావు,శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి,తరుణ్ రెడ్డి,కోటయ్య,కార్యాలయ సిబ్బంది శ్రీను,ఉపేందర్,ప్రతాప్,సాయి,రైతులు పాల్గొన్నారు..




# విద్యార్థినులు సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి.

**నాగారం జనవరి 3 ప్రజా జ్యోతి**

.విద్యార్థినులు సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి అని ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి అన్నారు. శనివారం మహాత్మా సావిత్రి బాయి పూలే జయంతి నీ పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పెన్నులు పంపిణీ



చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు ఆమె అని అన్నారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని జీవించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

కోదాడలో టీడీపీ విజయఢంకా సర్పంచులకు ఘన సన్మానం



**కోదాడ టౌన్ ,జనవరి 3 (ప్రజా జ్యోతి):**

కోదాడ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాష్ట్ర నాయకులు ఓరుగంటి ప్రభాకర్, ముత్తినేని సైదేశ్వరరావు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన 5 సర్పంచులు, 7 ఉప సర్పంచులు, 46 మంది వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ గెలుపుతో కోదాడలో పార్టీ బలోపేతంగా ఉందని మరొకసారి రుజువైందని అన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్నా మున్సిపల్, జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతో గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పని చేయాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు. ఈ గెలుపు పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చల్లా గురవయ్య, వేమూరి సతీష్, చక్రాల ఉమా పిచ్చయ్య, అక్కినపల్లి శ్రీరాములు, సీనియర్ నాయకులు బయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, కృష్ణారావు,కోడే వాసు, ఉప్పుగండ్ల శ్రీను, గుండు నాగేశ్వరరావు, చాపల శ్రీను,కొల్లు సత్యనారాయణ, పిట్టల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దభావి (చాకంపల్లి) గ్రామ అభివృద్ధికి కృషి - సర్పంచ్ ఏర్పుల రజిత శ్రీరాములు గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం పనులు ప్రారంభం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

ఆలేరు జనవరి 3 (ప్రజా జ్యోతి)

పెద్దభావి (చాకంపల్లి) గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం నూతన పాలక వర్గం కృషి చేస్తుందని గ్రామ సర్పంచ్ ఎర్పుల రజిత శ్రీరాములు అన్నారు.మోటకొండూరు మండలంలోని పెద్దభావి (చాకంపల్లి) గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం పనులను వారు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం గ్రామ పాలక వర్గం కృషి చేస్తుందని, గ్రామ అభివృద్ధి కోసం అన్ని పార్టీల వారు అందరం కలిసి పని చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నం అని అన్నారు.అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చేపూరి అంజి రెడ్డి,డి ఇ ఇ,ఏఈ , టి ఎ ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ , వార్డు సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు..ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్.

.భువనగిరి,జనవరి 3(ప్రజాజ్యోతి)

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ఏఐటీయూసీ,రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ అన్నారు.శనివారం రోజున ఆటో కార్మికుల సమస్యలు,పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో,అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా ఈరోజు ఇమ్రాన్ ఇంటి వద్ద ఉదయం పోలీసులు ఆరు గంటలకు వచ్చి ప్రివెంటివ్ అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటోలలో ప్రయాణికులు ఎవ్వరు ఎక్కడం లేదని దీనివల్ల ఆటో డ్రైవర్లు తమ పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటికిరాయిలు, ఆటో ఇన్సూరెన్స్, ఇన్స్ టాల్మెంట్ కట్టలేక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారి దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తి అయినా నేటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు



గనబోయిన వెంకటేష్ (రాణా) ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్.

## చేపల వేట పేరుతో నిండు చెరువు నీళ్లు ఖాళీ.

నడిగూడెం, జనవరి 3, ప్రజా జ్యోతి నడిగూడెం మండలం వల్లాపురం గ్రామంలో చేపల వేట పేరుతో చెరువు నీళ్లు ఖాళీ చేసిన ఘటన చోటుచేసుకుంది.జోరు నాట్లు జరుగుతున్న సమయంలో రైతులను ఇబ్బంది పెట్టి తూముల ద్వారా నీళ్లు వదిలి చెరువు ఖాళీ చేశారు.చెరువు నీళ్లు ఖాళీ చేయడంతో వరి నాట్లు లేటు అవుతున్నాయని రైతులు బాధని వ్యక్తం చేశారు.చెరువు నీళ్ల మీద ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు చెరువు నీళ్లు నింపి మళ్ళీ చెరువు నీళ్లు పొలానికి అందడానికి చాలా సమయం పడుతుందని ఈ లోపు సీజన్ సమయం అయిపోతుందని పంట నష్టం జరుగుతుందని వాపోయారు.చెరువు క్రింద వ్యవసాయం చేసే రైతుల అభిప్రాయం తీసుకోకుండానే చెరువు కాంట్రాక్ట్ దారులు వారి ఇష్టానుసారం దౌర్జన్యం గా చెరువు నీళ్లు ఖాళీ చేసి చేపలు పట్టడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికీ పది రోజుల నుండి చెరువు నింపుటకు చర్యలు తీసుకుంటారని వెదురుచూస్తున్న చెరువు కాంట్రాక్ట్ దారులు పట్టించుకోకపోవడం గమనార్హం.వచ్చేది వేసవి కాలం చెరువులో నీళ్ళు లేకపోతే వ్యవసాయ బావులు అడుగంటి సాగుకు, త్రాగునీటికి సమస్య తలెత్తుతుందని అన్నారు.ఇదంతా జరుగుతున్న అధికారులు ఏమి పట్టనట్టు నిండుగా ఉన్న చెరువు నీళ్లను ఖాళీ చేయించి చేపలు పట్టించడం పట్ల అధికారుల పట్ల రైతులు అనుమానించ దగ్గ విషయంగా పేర్కొన్నారు.అధికారులు చెరువు కాంట్రాక్ట్ దారులను చెరువు తక్షణమే నింపే చర్యలు చెప్పాలని లేకపోతే పంట నష్టానికి అనుమతి ఇచ్చిన అధికారులే బాధ్యులుగా ఉండాలని అన్నారు.జోరు నాట్లు జరుగుతున్న సమయంలో చెరువు కాంట్రాక్ట్ దారులకు తలొగ్గి నిండు చెరువు ఖాళీ చేయించడం పట్ల అధికారులపై గ్రామస్తులు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు.అధికారులు రైతుల గోడు పట్టనట్టు దౌర్జన్యంగా నిండు చెరువు ఖాళీ చేసి పది రోజులు గడుస్తున్న ఇంత వరకు చెరువు దగ్గరకు వచ్చి సమస్యను పట్టించుకొనే అధికారే కరువయ్యారని అన్నారు.ఇప్పటికైనా తక్షణమే చెరువు నింపుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



## మాజీ బీసీ కమిషనర్ ఆంజనేయులకు పుష్పగుచ్చం అందించిన స్వామి



ఆలేరు జనవరి 3 (ప్రజా జ్యోతి )యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చిలుకు స్వామి తెలంగాణ స్టేట్ మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మాజీ బీసీ కమిషనర్ నెంబర్ డాక్టర్ ఆంజనేయులు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీతా కార్మికుడి కుటుంబానికి కానా ఆర్థిక సాయం

హాలియా,జనవరి 3(ప్రజా జ్యోతి) కల్లుగీత కార్మిక కుటుంబానికి కొండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా అండగా నిలుస్తుందని కానా ట్రస్ట్ సభ్యులు నాతిని గణేష్ అన్నారు.శనివారం అనుముల మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఇటీవల కల్లుగీత వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి జారిపడి అక్కడికక్కడే శ్వాస విడిచి చనిపోయిన కట్టం లింగయ్య గౌడ్ కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ తెలంగాణ కల్లుగీత సంఘం అధ్యక్షుడు కొండా వెంకన్న బల్గూరి వెంకట్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న అసోసియేషన్ సభ్యులు నాతిని



గణేష్ రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు.ఇట్టి సహాయం జిల్లా మండల కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేశారు.జిల్లా మండల కల్లుగీత కార్మిక సంఘం కమిటీ తరపున కానా ట్రస్ట్ కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నర్సింగ్ సైదులు,కార్యదర్శి కట్టం పరమేష్,కాసాని సత్తయ్య, నాగరాజు లింగమ్మ,చెన్నయ్య రాము పార్వతమ్మ,ఉత్తరమ్మ బొమ్ము గాని హేమలత,నవీన్ నాగరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలతోనే మహిళల అభివృద్ధి-జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి

హుజూర్ నగర్ జనవరి 03 (ప్రజా జ్యోతి)

దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలతోనే మహిళల అభివృద్ధి జరుగుతుందని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. శనివారం హుజూర్ నగర్ లో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ విద్యతోనే సమాజం మార్పు చెందుతుందని సావిత్రిబాయి పూలే నమ్మేరన్నారు. ఆమె బాటలో ప్రయాణించడం తోనే మహిళల సాధికారిక సాధ్యమవుతుందని తెలిపారు. దేశంలో మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మహిళా జాతి ఏనాడు మరువ లేదన్నారు. నేటి మహిళలందరూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు పశ్య పిచ్చమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో



గౌరవ అధ్యక్షురాలు టౌన్ అధ్యక్షురాలు దేవరం సుజాత, వీరమ్మ సిగినం, అరుణ, వెంకటమ్మ పశ్య సారిక, లక్ష్మి, విమలమ్మ, వెంకటమ్మ, రాధ, ఎస్ కే జాన్ బి, పుల్లమ్మ, అరుణ, ఎస్ కే మీరాభి, ఎస్కే ఫాతిమా, లక్ష్మమ్మ, మంగమ్మ, సోమ గాని వెంకటమ్మ, మాధవి, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి

**కడుతున్న ఇళ్లకు బిల్లులు వెంటవెంటనే చెల్లించాలి**

**పేదల కోసం కొన్ని నిబంధనలు సడలించాలి**

**శాసనమండలిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సూచనలు**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 03, (ప్రజాజ్యోతి) :**

గ్రామసభల ద్వారానే పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ను ఎంపిక చేయాలని సిపిఐ ఎమ్మెల్సీ నెళికంటి సత్యం ప్రభుత్వానికి సూచించారు. శాసనమండలి సమావేశంలో శనివారం నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల పేరుతో లబ్ధిదారులను ఎంపిక చేయడం సరిగ్గా లేదని, రాజకీయాలకతీతంగా గ్రామసభల ద్వారా పేదలను ఎంపిక చేయాలని సూచించారు.



ప్రస్తుతం ఇండ్ల నిర్మాణంలో అమలు చేస్తున్న 600 ఫీట్ల స్లాపు నియమ నిబంధనలు కొంత సడలించాలని సూచించారు. కొందరు తమ వెసులుబాటుకు కోసం అదనంగా కట్టుకున్న బిల్లులు ఇవ్వాలన్నారు. చిన్నచిన్న పొరపాట్ల వల్ల కొందరు పేదలకు ఇండ్లు నిర్మిస్తున్న బిల్లులు అందడం లేదన్నారు. అధికారులు వాటిని సరిచేసి వెంట వెంటనే బిల్లును చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో రైతులకు ట్రాక్టర్లు ఇతర వాహనాలు ఉంటాయని అయినా వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. గతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలకు ఇండ్లను నిర్మించి ఇవ్వలేకపోయారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కొంత నిబంధనలు సడలించి పేదలు ఇండ్లు నిర్మించుకునేలా సహకరించాలని నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మ హిళా విద్య అభివృద్ధికి కృషి చేయాలి జానకి యేసయ్య

కోదాడ టౌన్ ,జనవరి 3 ( ప్రజా జ్యోతి):

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా విద్య అభివృద్ధికి కు కృషి చేయలని కోదాడ మున్సిపల్ మాజీ క్రిస్టియన్ మైనారిటీ కోఆప్షన్ సభ్యురాలు వంటేపాక జానకి యేసయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుక లను పట్టణంలోని స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో యునైటెడ్ పాస్టర్స్ నియోజకవర్గ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జానకి యేసయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశంలోని మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే త్యాగం మరువలేనిదని ఆమె తెలిపారు విద్యను ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం పోరాడిన ఆమె జీవితం దేశ మహిళలందరికీ మార్గదర్శకమైన తెలిపారు విద్య ద్వారానే మహిళలు బలహీనవర్గాలు స్వాలంబన అభివృద్ధి సాధ్యమని తెలిపారు నేటి విద్యావంతులైన మహిళలు సామాజిక రుద్రాల నిర్మూలనకై కృషి చేయాలని ఆమె తెలిపారు విద్యావంతులైన మహిళలు నిరక్షరాశులకు విద్యను నేర్పి విద్యావంతులు చేసినట్లయితే ఆమెకు మనం ఇచ్చే ఘన నివాళులు అని తెలిపారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్ అన్ని బాగా కోటయ్య మేరా బి మరియమ్మ శ్రావ్య చిన్న సైదులు ఎల్లమ్మ పాల్గొన్నారు..



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఆలేరు జనవరి 3 ప్రజాజ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సారాజిపేట గ్రామంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కంతి మధు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



లక్ష్మి కుమారి, ఉపాధ్యాయులు భాస్కరాచారి ,నరేష్, ఉప సర్పంచ్ శ్రీధర్, వాడు సభ్యులు శ్రీనివాస్, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ నేత చలమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, జనవరి 03, (ప్రజా జ్యోతి) : మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన పలువురు



బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం హైదరాలోని చలమల కృష్ణారెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు పాలుట్ల కుమార్, ఈరటి చెన్నయ్య, నూతన కంటి లింగస్వామి, మునుకుంట్ల బలరాం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సురిగిన నరసింహ గౌడ్, పాలకూరి నాగరాజు, వేముల నరసింహ గౌడ్, మునుకుంట్ల కిరణ్ కుమార్, చేపూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చల్లమల్ల కృష్ణారెడ్డి మునుగోడు నియోజకవర్గ యువసేన అధ్యక్షుడు రామోజీ హరి కుమార్ నూతన సంవత్సరం సందర్భంగా చల్లమల్ల కృష్ణారెడ్డికి వేంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేశారు.

# స్త్రీ విద్య చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలే జయంతివిద్యతోనే మహిళా అభ్యున్నతిప్రజా చైతన్య వేదిక కోదాడకన్వీనర్, రాయపూడి వెంకటేశ్వరరావు

కోదాడ టౌన్ ,జనవరి 3 (ప్రజా జ్యోతి):కోదాడ ఎంఎస్ జూనియర్ కళాశాల,కోదాడలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం, ప్రజా చైతన్య వేదిక సారధ్యంలో నిర్వహించినారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలాంకరణ తో ఘనంగా నివాళులర్పించారు. వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడినారు. స్త్రీ అభ్యున్నతికి, స్త్రీ విద్య హక్కుల కోసం శ్రీమతి సావిత్రిబాయి పూలే చేసిన విశేష కృషిని , జీవిత విశేషాలనువిద్యార్థులకు వివరించారు. విద్య ద్వారానే మహిళలు, బలహీన వర్గాలు, స్వాలంబన అభివృద్ధి సాధ్యమని తెలిపినారు. విద్యావంతులైన




మహిళలు సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు,జే ఆర్ కే మూర్తి, నరసింహారావు, రామ నరసయ్య, బడుగుల సైదులు, జి ఎల్ ఎన్ రెడ్డి, ఉదయగిరి, సత్యనారాయణ రెడ్డి, ప్రసాదు, బాబు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ సన్నిధిలో పౌర్ణమి ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ

చౌటుప్పల్, జనవరి 3 ( ప్రజా జ్యోతి ):చౌటుప్పల్ పట్టణంలోని మార్కండేయ నగర్‌లో గల శ్రీశ్రీశ్రీ ఈశాన్య ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా శనివారం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అన్నదానానికి సహకరించిన గుణగంటి యాదగిరి?చింతకింది సాయిలు దంపతులు, సుర్వి కృష్ణ?జంగమ్మ, మలిగే ఊశయ్య?రాములమ్మ, ఎర్రసాని సతీష్?శ్రావణి దంపతులకు దేవస్థాన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడాయి.

## అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టీఎన్జీవో యూనియన్ నాయకులు



**కోదాడ టౌన్, జనవరి 3 (ప్రజా జ్యోతి):**

కోదాడ, ఆర్డీవో సూర్యనారాయణ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, వెటర్నరీ ఏడి డాక్టర్. పెంటయ్య,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఏటీవో షరీఫ్ బాబా,ఎస్ టి ఓ ,బి శ్రీనివాసరావు ,పట్టణ సీఐ శివశంకర్ , ఎంపీడీవో ఇస్సాక్ హుస్సేన్ ,ఎమ్మార్వో వాజిద్ అలీ లను టీఎన్జీవో అధ్యక్షుడు గడ్డం చిరంజీవి ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు శనివారం కలిసి, పుష్పగుచ్ఛలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.జనవరి 1న రాష్ట్ర పోలీస్ సేవా పథకానికి ఎంపికైనందుకు డిఎస్పికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు...అందరి అధికారుల భాగస్వామ్యంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిత్తలూరి పద్మ, కోశాధికారి రాధిక, జనరల్ సెక్రెటరీ రమాదేవి,ఆర్గనైజేషన్ సెక్రటరీ విక్రమ్, యూనియన్ సభ్యులు మమత,అక్షయ తేజ, అన్వేష్, నసిమా,లతీమున్,ఎ౹హరికృష్ణ,సైదుల ు,ప్రభాకర్,బాలకృష్ణ,పులి శీను,బలరాం నాయక్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల అధికారుల పరిచయం

ఆలేరు జనవరి 3 (ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సారాజిపేట మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులను శనివారం పాఠశాల ఉపాధ్యాయులు పానుగంటి భాస్కరాచారి మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు విద్యార్థులకు చూపిస్తూ అధికారులు పనిచేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎంఈఓ లక్ష్మి, ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, తదితరులను పరిచయం



చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి చూపిన దారిలో మహిళా విద్యా ప్రగతి

**కోదాడ టౌన్, జనవరి 3 (ప్రజా జ్యోతి):**

మహిళలనువిద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు సమాజ కట్టుబాట్లను సవాల్ చేస్తూ దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచిన సావిత్రిబాయి పూలే జయంతిని కోదాడలో ఘనంగా నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కోదాడ కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆనాడు సావిత్రిబాయి పూలే చేసిన సాహసం ఈనాడు మహిళలు విద్యారంగంలో ముందడుగు వేయడమే కాకుండా, పురుషులకన్నా మిన్నగా అవకాశాలను సద్వినియోగం చేసుకునే స్థాయికి తీసుకొచ్చిందన్నారు. మహిళా విద్యకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, ఎర్నేని వెంకటరత్నం బాబు, కందుల కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, పాలూరి సత్యనారాయణ, లిక్కి మోహన్‌రావు, మాలోతు సైదా నాయక్, రావెళ్ల కృష్ణారావు, గుండెల సూర్యనారాయణ, గంధం యాదగిరి, బహుజన్, బాగ్దాద్, బాబా, అలీ, మెండం సైదిబాబు, ఎస్ దాని, దేగ శ్రీధర్, గంధం పాండు, గుండంపంగు రమేష్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



## సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం స్వచ్ఛభారత్ లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి





**సంస్థాన్ నారాయణపురం, జనవరి 03, (ప్రజాజ్యోతి)**

: సంస్థాన్ నారాయణపురం గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చుదామని గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రజలను కోరారు. శనివారం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్, సిపిఐ పార్టీ ల నాయకులు గ్రామంలోని అంగడి ప్రాంతంలో చెత్తాచెదారాన్ని ఊడ్చి ఎత్తి వేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజల ఆరోగ్యం బాగుంటుందన్నారు. అనంతరం గ్రామంలో పడుతున్న కోతులను పరిశీలించారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశం కు కృతజ్ఞతలు

**మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి**

రామన్నపేట జనవర 3 ప్రజా జ్యోతివెల్లంకి-గుండ్రంపల్లి బీటీ రోడ్డుకు సుమారు 2 కోట్ల రూపాయలు మంజూరు చేసి టెండర్లు పూర్తి కావడానికి కృషి చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషానికి వెల్లంకి మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.గుంతలుగా మారి అధ్వానంగా తయారై ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడంతో విషయం ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకెళ్లడంతో ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రెండు కోట్ల



రూపాయలు మంజూరు చేయించారు. ఆ రోడ్డుకు టెండర్లు పూర్తి కావడంలో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషానికి కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు. సర్పంచ్ గరిక సత్యనారాయణ.

రామన్నపేట జనవరి 03 ప్రజా జ్యోతి.సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో



పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ కుల వివక్షతకు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర మహిళ, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉపసర్పంచ్ మోటె రమేష్, మండల సీనియర్ నాయకులు వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేశం, ఎండీ అక్రమ్, కొత్తపల్లి అబ్రహం, సాల్వెరు అశోక్, మొహమ్మద్ నాసర్, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, మోటె మహేష్, కొమ్ము రామస్వామి, పల్లపు రవి, అజర్ తదితరులు పాల్గొన్నారు.

## గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన.సర్పంచ్ గరిక సత్యనారాయణ.

రామన్నపేట జనవరి 3 ప్రజా జ్యోతి.రామన్నపేట మండల కేంద్రంలో గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్పిఎఫ్ క్రికెట్ టోర్నమెంట్ స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ



ప్రారంభించడం జరిగింది వారు మాట్లాడుతూ యువత క్రీడలలో ముందంజ ఉండాలని ఈ క్రీడల ద్వారా ఆరోగ్య ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందని చెడు మార్గాలకు వెళ్లకుండా యువత ముందుండి రాబోయే భావితరాలకు ఒక దిక్సూచిగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జమీరుద్దీన్, జెల్ల వెంకటేశం, సాల్వేర్ అశోక్, నాసర్, బొడ్డు సురేందర్ రావు ,మోటె రమేష్, అన్వర్ ,కోట సుధాకర్, మోటె మహేష్, గొరిగ శేఖర్ ,కొమ్ము శేఖర్ ,అజార్, బంద లింగస్వామి, డేవిడ్ శేఖర్, రాపోలు ఉపేందర్ పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి

**రామన్నపేట జనవరి 3 ప్రజా జ్యోతి**

రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శనివారం సీపీఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు, శాసనమండలి మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సమీప బంధువు మిరియాల



రామచంద్రం మరణించగా పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించారు, ఆయన వెంట మాజీ సర్పంచ్ మిరియాల భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి,బడుగు రమేష్, భారత మృత్యుంజయ తదితరులు ఉన్నారు.

# కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం.. కమనీయం





**నార్కట్ పల్లి, జనవరి 3 ( ప్రజా జ్యోతి ) :**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం షాపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని శనివారం వేద పండితులు శ్రీ కారంపూడి నరసింహ చార్యులు, రాకేష్ చార్యులు ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం ఇచ్చారు. కళ్యాణం మీద కూర్చున్న భక్తులకు శాలువాతో సన్మానించారు. భక్తులు తిలకించడానికి ఎల్ఈడి స్క్రీన్లు, ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.సర్పంచ్ ఏర్పుల మంజుల స్వామి దంపతులు, ఉప సర్పంచ్ గోలి సాగర్ రెడ్డి ప్రత్యేకంగా ఏర్పాట్లపై శ్రద్ధ చూపారు. కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నార్కెట్ పల్లి నూతన సర్పంచ్ జేరుబోతుల భరత్ గౌడ్, నార్కట్ పల్లి ఎంపీడీవో ఉమేష్, ఎం పి ఓ సురేష్, హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం వీరికి వేద పండితుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్, కర్నాటి ఉపేందర్, దేవునిరి కార్తిక్ స్వప్న, పరమేష్ ముదిరాజ్, నరేష్, కన్నెబోయిన రామలింగయ్య, మాగీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ మల్లేపల్లి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలికి ఎమ్మెల్యే బాలునాయక్ శుభాకాంక్షలు

కొండ మల్లేపల్లి, జనవరి 03,(ప్రజాజ్యోతి):కొండ మల్లేపల్లి మండల సర్పంచ్ ఫోరం నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైనకోల్ ముంతల్ పహాడ్ గ్రామ సర్పంచ్ రమావత్ సరస్వతి రవి నాయక్ గారిని శనివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ సర్పంచ్ల సమన్వయంతో మండలంలోని గ్రామాల అభివృద్ధికిసర్పంచ్ ఫోరం కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ,గుర్రపు తండా సర్పంచ్ రమావత్ సేవా నాయక్, రామునిగుండ్ల తండ సర్పంచ్ సంగీత సురేష్ నాయక్, మాజీ సర్పంచ్ అరుణ శక్రు నాయక్,కొర్ర తండ ఉప సర్పంచ్ నాగరాజ్ నాయక్, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రీబాయి పూలేచదువుల తల్లి సంఘ సంస్కర్త పూలేమహిళలు ఆమె అడుగుజాడల్లో నడవాలిమహిళ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నాంపల్లి,జనవరి,03(ప్రజా జ్యోతి):సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ పసునూరు, ముష్టిపల్లి, గట్లమల్లేపల్లి, చిట్టంపాడ్, బీటీ పురం, యుపిఎస్ మందాపురం పాఠశాలలో ఘనంగా చేపట్టారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా సర్పంచులు, విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మల్లికార్జునరావు, నాంపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. దేశంలో పాఠశాలలు నిర్మించి విద్యను అందించిన చదువుల తల్లి సంఘసంస్కర్త సావిత్రిబాయి అన్నారు. కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయులు సావిత్రిబాయి పూలే అన్నారు. దేశంలో మహిళ విద్యకు పెద్దపీట వేస్తూ స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలను ప్రారంభించింది. తన భర్తతో కలిసి సత్యశోధన సమాజాన్ని స్థాపించి ఆమె బాల్యవివాహాలు, మూఢనమ్మకాలను నిర్మూలన రూపుమాపటం, వితంతు పునర్వివాహం కోసం కృషి చేశారని తెలిపారు. మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళలు ఆమె అడుగుజాడల్లో నడవాలని, మహిళల అభివృద్ధికి పూలే ఎంతో కృషి చేశారని సూచించారు. ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల విద్య కోసం సావిత్రి భాయ్ పులే త్యాగం మరువలేనిది స్నేహ దుర్గయ్య



**కోదాడ రూరల్ ,జనవరి 3(ప్రజా జ్యోతి):**

ఈ దేశంలోని మహిళల విద్య కోసం సావిత్రిబాయి పులే త్యాగం మరువలేనిదని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శనివారం భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్నేహ దుర్గయ్య సావిత్రిబాయి పూలే చిత్రపటానికి గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల విద్య కోసం సావిత్రిబాయి త్యాగం విద్యనే ఆయుధంగా చేసుకొని సమానత్వం కోసం పోరాడిన ఆయన జీవితం దేశ మహిళలందరికీ మార్గదర్శకమని తెలిపారు . విద్య ద్వారానే మహిళలు, బలహీన వర్గాలు, స్వాలంబన అభివృద్ధి సాధ్యమని తెలిపినారు. విద్యావంతులైన మహిళలు సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్ శెట్టి కోటేశ్వరరావు ,9వ వార్డు నెంబర్ బండి చిన్నకోటయ్య, మాజీ సర్పంచ్ పొట్ట విజయ కిరణ్, గురవయ్య, కాసాని సత్యం, లక్ష్మయ్య, ధనమూర్తి, కే వెంకన్న ,ఎం కృష్ణారావు ,స్రవంతి, శ్రీను, శ్రీనివాసరావు ,కొండలు, నాగస్వరూప, పాండు, ఉపాధ్యాయులు లు ఆశా వర్కర్లు ,సిబ్బంది, ఏఎన్ఎం, సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ నుండి ఫిర్యాదుల స్వీకరణ

**మిర్యాలగూడ జనవరి 03,( ప్రజాజ్యోతి ):**

సీనియర్ సిటిజన్స్ ఫిర్యాదుల దినం సందర్భంగామిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ శనివారం 4 ఫిర్యాదులనుస్వీకరించారు. ఒకరు కూతురుపై ఫిర్యాదు తో రాగా, మరొకరు కొడుకు, కోడళ్ళ వేదిస్తున్నారని కొందరు ఫిర్యాదులతో వచ్చారు. వారి వాదనలను , ప్రత్యర్థుల వాదనలను విన్నారు. వారందరికీ తీర్పు కాపీ పంపుతామని ఆయన తెలిపారు. ఫిర్యాది, ప్రత్యర్థులకు హితబోధ



చేశారు. సీనియర్ సిటిజన్ పట్ల కుటుంబ సభ్యులు బాధ్యతగాఉండాలన్నారు. వృద్ధులు కూడా ఓపికతో ఉండాలని కోరారు. వృద్ధప్యంలో ఎవరితో వైరానికి పోకుండా ప్రశాంతంగా ఉండాలని ఆయన కోరారు. సీనియర్ సిటిజన్ ఫిర్యాదులు ఆలకించే అధికారుల బృందం సభ్యులైన మిర్యాలగూడ అర్బన్, దామరచర్ల ఐసీడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్లు, వృద్ధుల సంక్షేమ శాఖధికారులు రేఖల మమత, ఎన్. చంద్రకళ పాల్గొన్నారు.

# బి ఎల్ ఓ ల గైర్హాజర్ పై సబ్ కలెక్టర్ అసంతృప్తి





**మిర్యాలగూడ,జనవరి 03,( ప్రజాజ్యోతి )**

: మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై జరుగుతున్నసమావేశానికి బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఓ)లు రాక పోవడం పట్ల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేటు కాన్ఫరెన్స్ ఓపెన్ హాలులో జరిగిన మిర్యాలగూడ, పట్టణం, మండలం బూతు స్థాయి అధికారుల (బిఎల్ఓల) రెండో రోజు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా పేపర్ వర్క్ పూర్తి చేయకుండా అవాగాహన రాదని, ప్రతి బి ఎల్ ఓ లు హాజరు కావాలని సంబంధిత అధికారులుపిలిపించాలని ఆదేశించారు. పేపర్ వర్క్ తర్వాత ఇంటింటికి తిరిగి జాబితాలో ఉన్న లేని వారిని గుర్తించి చేర్పులు, మార్పులు చేయాలని ఆయన కోరారు. మిర్యాలగూడ మండలం, పట్టణ పరిధిలో 60 శాతం ఉందని ఆయన అన్నారు. అన్ని మండలాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మిర్యాలగూడ పట్టణం, మండలం లో మ్యాపింగ్ వేగవంతం చేయాలని ఆయన కోరారు. బిఎల్ఓలు అయిన అంగన్వాడీ టీచర్లు బాధ్యతగా పని చేయాలని మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు.సమావేశంలో కార్యాలయ పరిపాలన అధికారి,ఇంచార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్,గణాంక అధికారి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో అలంకారంగా మారిన గాలిపంపులు వాహనదారులకు తప్పని తిప్పలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 03 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పెట్రోల్ బంకుల్లో గాలిపంపులు కేవలం అలంకార ప్రయోజనానికే పరిమితమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని ఏ ఒక్క పెట్రోల్ బంకులో కూడా గాలిపంపులు సక్రమంగా పనిచేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెట్రోల్ బంకుల్లో కనీస వసతులు కల్పించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా బంకుల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో టైర్లలో గాలి నింపించుకోవడానికి వాహనదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉన్నప్పటికీ, చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి పెట్రోల్ బంకులను తనిఖీ చేసి, నిబంధనలు పాటించని బంకులపై తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆడపిల్లల చదువు దేశానికే వెలుగు

**నాంపల్లి,జనవరి, 03 (ప్రజా జ్యోతి):**

ఆడపిల్లలకు చదువు నేర్పించడం వలన ఇంటితోపాటు దేశానికే వెలుగు నిస్తుందని మండల విద్యాధికారి మల్లికార్జున రావు అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లిలో మహిళా భౌతిక శాస్త్రం ఉపాధ్యాయురాలు అరుణ మాట్లాడారు. ఆడపిల్ల నాణ్యమైన ఉన్నత విద్యను అభ్యసించాలని, ఆడపిల్ల చదువుతో




కుటుంబం అభివృద్ధి, సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటారని ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, 33% రిజర్వేషన్లు కల్పిస్తుందని, గురుకులాలు ,కేజీబీవీలు స్థాపించి మహిళ విద్య కోసం ప్రభుత్వం మరెన్నో అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను చదివించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం అజయ్ కుమార్ ఉన్నారు.

# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెన్ పహాడ్ మండలం జనవరి 3(ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలలో, మండల యూటీఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో, శనివారం ముఖ్య అతిథి ఎం ఈ ఓ నకరికంటి రవి చేతుల మీదిగా నూతన సంవత్సర 2026 శుభాకాంక్షలు తెలుపుతూ యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ లను ఈరోజు విడుదల చేయటం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలో యుటిఎఫ్ సంఘాన్ని బలోపేతానికి తమ వంతుగా కృషి చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో అగ్ర గ్రామిగా ముందు బాగానే ఉంటామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, యుపిఎస్ చెట్ల ముకుందాపురనీ ప్రధాన కార్యదర్శి, సూరారపు లింగయ్య,పిఎస్ అనాజిపురం మండల కార్యవర్గ కార్యదర్శులు, గండమల్ల రాంబాబు, బైరెడ్డి మనోహర్ రెడ్డి, వెలిశాల బిక్షం, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్, బానోత్ రాంజీ పిఎస్ పెద్ద గ్యార కుంట తండా ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## జిల్లా ఎస్పీ నరసింహ



**నూతనకల్.. జనవరి 03 ప్రజాజ్యోతి:**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నిర్వహణ పరిసరాలను పరిశీలించి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రహదారి వెంట ప్రతిష్టమైన నిఘా ఉంచాలని, భద్రత పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ రవాణా రోడ్డు ప్రమాదాలను ప్రతిష్టంగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫిర్యాదుల స్వీకరణ కేసుల నమోదులు ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు.. ఫిర్యాదులపై త్వరగా కేసులు నమోదు చేసి దర్యాప్తులు వేగంగా చేయాలని తెలిపారు. నేరస్తులకు శిక్షలు అమలయ్యే నాణ్యమైన దర్యాప్తు చేయాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్న ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు పండుగల సమయంలో తగుజాగ్రత్తలు వహించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నరసింహారావు, ఎస్సై నాగరాజు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు..

# ఘనంగా సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి

గరిడేపల్లి,జనవరి 3,(ప్రజా జ్యోతి): సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని గరిడేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మాట్లాడుతూ సావిత్రిబాయి గొప్ప సంఘసంస్కర్త అని భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయులని తెలిపారు.సమాజంలో అసమానతలు రూపుమాపడం కోసం ఆమె ఎనలేని కృషి చేసిందని తెలిపారు.ఆమెని ఆదర్శంగా తీసుకొని సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను శాలవులతో ఘనంగా సత్కరించారు.ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీల రాణి,శోభన,భాగ్యలక్ష్మి, పుతిలి బేగం, సిహెచ్ కల్పన, నాగరాజు, ఎస్ వెంకటేశ్వర్లు, జి సత్యనారాయణ,ఎండి ఖాజా మొయినుద్దీన్,డి హుస్సేన్,ఎం కృష్ణ ప్రసాద్, సీఆర్పీ రామకృష్ణ తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి.. జనం ఇమ్మతి

### జాగృతి జనంబాటలో బాగంగా మండలంలో పర్యటించిన కవిత

### రాజకీయాల్లో మార్పులు రావాలి విద్య వైద్యాన్ని విస్మరించి ఊరుకునేది లేదు..

### పేద ప్రజలకు అండగా జాగృతి నిలుస్తుంది

### ఉద్యమకారులను పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలంజాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖలు

**నూతనకల్.. జనవరి 03 ప్రజాజ్యోతి :**

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. 'జనంబాట'లో భాగంగా శనివారం ఆమె సూర్యాపేట జిల్లాలో పర్యటించారు.. ఈ మేరకు మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కవితక జాగృతి కార్యకర్తలు,అభిమానులు బారీ సంఖ్యలో పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆమె ఆరోపించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉద్యమ కారులను పట్టించుకోవడంలో తెలంగాణ రాష్ట్ర సర్కారు విఫలం అయిందని దుయ్యబట్టారు.. జిల్లా అభివృద్ధిలో తాను ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై దృష్టి సారించానని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు ఉచితంగా అందించాల్సిన విద్య వైద్య రంగాలను ప్రభుత్వాలు విస్మరించాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయలేదని ప్రజల అవసరాలను గుర్తించి పరిపాలన చేయాల్సిన ప్రభుత్వాలు పేద ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలయ్యే వరకు మారోజు వీరన్న స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. జాగృతి పేదలకు అండగా ఉంటూ సామాజిక తెలంగాణ ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు.





రాష్ట్ర సాధన కోసం 1200 మంది అమరులైనారని అందరికీ ఆర్థిక సాయం అందలేదని అమరులైన ప్రతి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం వచ్చేంతవరకు జాగృతి పోరాట చేస్తుందని అన్నారు. అనంతరం సూర్యాపేట దంతాలపల్లి రహదారిపై శిథిలావస్థలో ఉన్న గుండ్లసింగారం బ్రిడ్జిని పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బ్రిడ్జి పనులను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి, రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, నకరికంటి చిరంజీవి, పిట్టల మహేష్, ఉద్యమకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

### ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలుమహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

మునుగోడు, జనవరి ,03 , ప్రజా జ్యోతి,మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నూతనంగా సర్పంచ్ దంపతులు పాల్గొన్నారు ముందుగా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి చారు అనంతరంమాట్లాడుతూ తన భర్తనే గురువుగా మార్చుకొని దేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రి బాయిపులే అని అందరూ ఆదర్శంగా తీసుకొని ,మంచిగా చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని స్కూల్ పిల్లలకి ప్రోత్సహించారు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలోమహిళా ఉపాధ్యాయులు జి గీత వాణి ,యల్ హేమలత ,హీనా కీసర్, జి శైలజ, వీరమల్ల అపర్ణ,భవాని, లక్ష్మి ప్రసన్న, నవ్య శ్రీ ,పుణ్యావతి, త్రివేణి ,నవ్య లను శాలువలతో ఘనంగా సన్మానించారు



### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పలకల పంపిణీ శర్బనాపురం ఉపసర్పంచ్ మౌనిక సురేష్

ఆలేరు జనవరి 3 (ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామ ఉపసర్పంచ్ సైదాపురం మౌనిక సురేష్ దంపతుల కూతురు జశ్విత నాలుగో పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు , అంగన్వాడి విద్యార్థులకు పలకలను శనివారం పంపిణీ చేశారు. సందర్భంగా జశ్వితకు ఉపాధ్యాయులు విద్యార్థులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీదేవి ఉపాధ్యాయురాలు అనూష, అంగన్వాడి టీచర్ యాదలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# పోరాటాలతో ప్రజా సమస్యల పరిష్కారం - మల్లు నాగార్జున రెడ్డి అయ్యన్న ఆశయాలు సాధించాలి




**గరిడేపల్లి,జనవరి 3,(ప్రజా జ్యోతి):**

ప్రజా పోరాటాలు,ఉద్యమాలతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు స్వర్గీయ పుల్లెంల అయ్యన్న సంతాప సభ శనివారం మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం నిలబడి పోరాటాలు చేసేది సిపిఎం పార్టీ నేనని అన్నారు.స్వర్గీయ అయ్యన్న ఈ ప్రాంత ఎర్రజెండా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని పేర్కొన్నారు, స్వర్గీయ సిపిఎం ఉద్యమ నేత మెదరమెట్ల సీతారామయ్య నమ్మిన బంటుగా పనిచేసిన అయ్యన్న ఆశయాలు సాధించాలని ఆయన కోరారు. అయ్యన్న చివరి వరకు ఎర్రజెండా నీడలో ఎర్రజెండా పక్షాన పోరాటం చేశారని,గీత కార్మికుల సమస్యలపై, వ్యవసాయ కార్మిక సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం చేసిన వ్యక్తిగా ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, రైతు సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు బంగారయ్య, గ్రామ ఉపసర్పంచి సోమయ్య, మండల కమిటీ సభ్యులు దోసపాటి బిక్షం, కొక్కిరేణి గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను, మాజీ ఎంపీటీసీ యానాల సుశీల, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బిక్షమయ్య, రాంబాబు, కాశయ్య, నందిపాటి సైదులు, వెంకన్న, పుల్లెంల సైదులు, స్వర్గీయ అయ్యన్న కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.

# హామీలు కాదు ? పనులు? కోతుల సమస్యకు పరిష్కారం చూపిన సర్పంచ్


**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న అన్నారం సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి**

తుంగతుర్తి, జనవరి 3, (ప్రజా జ్యోతి):గ్రామంలో నెలల తరబడి ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యకు నూతన సర్పంచ్ వెంటనే స్పందించారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో నాటి సర్పంచ్ అభ్యర్థి, నేటి సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక సిబ్బందిని రప్పించి కోతులను పట్టించి అటవీ ప్రాంతానికి తరలించారు. దీంతో గ్రామస్తులు ఊరట చెందారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలన సాగిస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించినందుకు గ్రామస్తులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు, కడారి సుకన్య, మరికంటి జానకమ్మ, దేవదాసు, రాయుడు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ముప్పై ఏళ్లుగా ఇరుకు ఇళ్ల లో మగ్గిపోతున్నారు..

## ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకుందాం..!అసెంబ్లీ లో గళమెత్తిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఓకే అన్న మంత్రి పొంగులేటి



మిర్యాలగూడ, జనవరి 03,( ప్రజాజ్యోతి ): పట్టణానికిఆయువుపట్టుగా ఉన్న 14 వార్డులలో 30 ఏళ్లుగా



పెరుగుతున్న కుటుంబ సభ్యులతో చాలీచాలని ఇరుకు గదులతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ సొంతింటి కల నెరవేరే మార్గం లేక దుర్భరంగా గడుపుతున్న పేదలకు అండగా నిలిచి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకునేలా ప్రభుత్వం చొరవ చూపాలంటూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) అసెంబ్లీలో తన గళం వినిపించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఇందిరమ్మ గృహాలపై జరిగిన చర్చ లో మిర్యాలగూడ పట్టణంలో ముఖ్యంగా తాళ్లగడ్డ, షాబునగర్, బంగారిగడ్డ, బాపూజీ నగర్, ప్రకాష్ నగర్, రాంనగర్, నందిపాడు, సుందర్ నగర్, ముత్తిరెడ్డి కుంట, గాంధీనగర్, ఏడు కోట్ల తండా, వినోబా నగర్, సీతారాంపురం, కలాల్ వాడ లలో నిత్యం కూలీ పనులు,చిరు ఉద్యోగాలు చేసుకునే పేద ప్రజలే ఉంటారన్నారు. గ్రామ పంచాయతీగా ఉన్న నాటి నుండి మున్సిపాలిటీ స్థాయికి మిర్యాలగూడ చేరుకుని దాదాపు మూడు దశాబ్దాలు గడిచాయని, కుటుంబ సభ్యుల సంఖ్య పెరగటంతో చాలీచాలని ఇరుకు గదులతో ఒకరు ఇంట్లో ఉంటే,మరొకరు బయట కూర్చోవాల్సిన దుస్థితిలో పేద కుటుంబాలుమగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పరిస్థితి చూస్తే కడుపు తరుక్కు పోతుందన్నారు. గత ప్రభుత్వ హాయామం లో సుమారు 500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించినప్పటికీ, లబ్ధిదారులకు అందించ కపోవడంతోనిరుపయోగంగా మారి శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. వాటిని కూడా మరమ్మ త్తులు చేసి పేద లబ్ధి దారులకు అందజేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. గత పాలకుల అండతో ప్రభుత్వ భూముల పక్కన వెంచర్లు వేసి ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేశారని సభ దృష్టికి తీసుకువెళ్లారు. వాటిని ప్రక్షాళన చేసి ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని కోరారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేలా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థన పై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగాస్పందించారు. అర్బన్ ప్రాంతాలలో ఉన్న పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇస్తామని భరోసా ఇచ్చారు.నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మరమ్మత్తులు చేసి లబ్ధిదారులకు అందిస్తా మన్నారు. ఈ అంశం మీడియా లో ప్రచారం కావడం తో పట్టణ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గాయపడిన సాయికి పద్మశాలి చేయూత 21000 ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు జనవరి 3 (ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన పద్మశాలి కుటుంబ సభ్యులు నారాయణ సాయి మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో ఆలేరు పట్టణానికి చెందిన పద్మశాలి చేయూత సభ్యులు వారి తల్లిదండ్రులను పరామర్శించి ప్రమాదానికి గురైన సాయి ఖర్చుల కొరకు 21000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు చిక్క శ్రావణ్, గజ్జల రమేష్, బాలరాజు, మురారి ,శివకుమార్ ,బాలరాజు ,సోమరాజు ,వెంకటేష్ ,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి: ఎస్ఐ క్రాంతికుమార్

తుంగతుర్తి, జనవరి 3,(ప్రజా జ్యోతి):ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా



నిబంధనలు పాటించాలని ఎస్ఐ క్రాంతికుమార్ అన్నారు. శనివారం తుంగతుర్తిలోని మెయిన్ రోడ్డుపై రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలన్నారు. ఆటో డ్రైవర్లు, వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోల్లో ఎక్కువ మంది ప్రయాణికులను తీసుకెళ్లొద్దని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజు, రవి, వాహనదారులు, యువకులు పాల్గొన్నారు.

## వార్డులను క్రమపద్ధతిలో ఏర్పాటుచేయాలి..సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్



కోదాడ టౌన్ ,జనవరి 3 (ప్రజా జ్యోతి):కోదాడ మున్సిపాలిటీ పరిధిలో వార్డులను క్రమపద్ధతిలో ఏర్పాటుచేయాలని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ అధికారులు ఇష్టం వచ్చినట్లుగా వార్డుల విభజన చేశారన్నారు. ప్రస్తుతం కోదాడ పట్టణం ఎంతో విస్తరించిందని, ఒకే దగ్గర ఉన్న కాలనీలను ఒకే వార్డుగా ఏర్పాటుచేయాలన్నారు. ఒక్కో వార్డుకు 1700 నుంచి 2 వేల ఓట్లు ఉండేలా విభజన చేయాలన్నారు. ఇష్టానుసారంగా విభజన చేయడం వలన అభివృద్ధి జరగదన్నారు. క్రమపద్ధతి పాటించి, వార్డుల సంఖ్యను పెంచాలని కోరారు.

### కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోదాడ మండల కాంగ్రెస్ నేతలు..



కోదాడ రూరల్ జనవరి 3 ( ప్రజా జ్యోతి )2026 నూతన సంవత్సర సందర్భంగా, కోదాడ మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరిస్తామని నాయకులు పేర్కొనగా, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని డీఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మందలపు శేషయ్య, ఈర్ల సీతారాం రెడ్డి , మల్లెల బ్రహ్మయ్య, సర్పంచులు కొత్త గురువయ్య, నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అకాల మరణం చెందిన వేముల కొండలు కుటుంబానికి ఆర్థిక సహాయంఅందజేసినవెంకటాపురం యువకులు

నల్గొండ జిల్లా జనవరి 03 ( ప్రజా జ్యోతి):నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మానవత్వం పరిమళించింది. ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన వేముల కొండలు కుటుంబాన్ని ఆదుకునేందుకు వెంకటాపురం యువకులు ముందుకొచ్చారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొండలు కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో, వెంకటాపురం యువకులు కలిసి రూ. 46,000 నగదును సేకరించారు. శనివారం నాడు మృతుడి స్వగృహానికి వెళ్లి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి సేకరించిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడు కొండలు కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న తమను ఆదుకున్న వెంకటాపురం యువకులు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న తోటి వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన వెంకటాపురం యువకులు ఉదారతను గ్రామస్తులు, మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన సావిత్రి బాయి పూలే ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



**మిర్యాలగూడ,జనవరి 03( ప్రజాజ్యోతి ):**

మహిళల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించి వెలుగు నింపిన ఘనత సావిత్రిబాయి పూలేది అని అన్నారు టూ టౌన్ ఐద్వా కార్యదర్శి పాదూరి గోవర్ధన. మిర్యాలగూడ చైతన్య నగర్ లో శనివారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళాఉపాధ్యాయురాలుగా చరిత్ర సృష్టించిన విప్లవ మూర్తి అన్నారు. సావిత్రిబాయి అక్షర జ్ఞానం తో మహిళల తలరాతను మార్చిన మహాతల్లిని, అణగారిన వర్గాల జీవితాలలో ఆశాజ్యోతి వెలుగులు నింపిన మహానుభావురాలన్నారు. ఆడపిల్లలు చదువుకుంటే పాపం వస్తుందనే మూఢనమ్మకాల మధ్య, ఆమె పాఠశాల, వితంతువులు, అనాథల కోసం ఆశ్రమ గృహాలు, ఏర్పాటు చేసి వారికి జీవన మార్గం చూపించ న్నారు. సావిత్రిబాయి పూలే కేవలం ఒక వ్యక్తి కాదు ఆమె ఒక శక్తి, ఒక విప్లవం,ఒక దీపం అన్నారు. మహిళల హక్కుల కోసం మహిళల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత మహిళాఉపాధ్యాయురాలు జయంతిని మహిళా ఉపాధ్యాయదినోత్సవంగా జరుపుకుంటున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు యాదమ్మ, హేమలత,శ్వేత, నిర్మల బుజ్జమ్మ,ఎల్లమ్మ,లావణ్య జ్యోతి,శైలజ పాల్గొన్నారు.

# కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వీడ్కోలు సన్మానం

### నల్గొండ జిల్లాలో కలెక్టర్ గా పని చేసిన 14 నెలల కాలం మర్చిపోలేనిది

### జిల్లాలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో జిల్లా అధికారుల సహకారం మరువలేనిది నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జనవరి 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**



నల్గొండ జిల్లాలో కలెక్టర్ గా పని చేసిన 14 నెలల కాలం మర్చిపోలేనిదని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో జిల్లా అధికారుల సహకారం మరువలేనిదని అన్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలలో అధికారులందరూ సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని జ్ఞాపికలు, శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ డి ఓ లు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా, మండల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

